ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి : 18 సంచిక : 321 శుక్రవారం, జులై 18, 2025 పేజీలు:4 వెల: 1 రూ/
Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam

# పొద్దుగాల గరంగరం.. సాయంత్రం భారీ వర్షం

## – రోడ్లన్నీ జలమయం



**హైదరాబాద్** వేసవిలో మాదిరి తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్న హైదరాబాద్ ప్రజలకు వరుణుడి రాకతో భారీ ఊరట లభించింది. గురువారం మధ్యాహ్నం తీవ్రస్థాయిలో ఎండ ఉండగా సాయంత్రం వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ మొత్తం తడిసి ముద్దయ్యింది. కొన్ని రోజులుగా తీవ్ర వేడితో వేడెక్కిన హైదరాబాద్ ఈ వర్షంతో కొంత చల్లబడింది. వర్షం రాకతో వేడి నుంచి భారీ ఉపశమనం ఏర్పడింది. వర్షాకాలం ప్రారంభంలో దంచికొట్టిన వర్షాలు కొంత విరామం తీసుకుని గురువారం సాయంత్రం కొంత పడింది. హైదరాబాద్‌లోని

2లో..

# హిమగిరుల్లో గర్జించిన ఆకాశ్

## – ఆకాశ్ ప్రైమ్ మిసైల్ పరీక్ష సక్సెస్



**న్యూఢిల్లీ** పూర్తిస్థాయి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఆకాశ్ ప్రైమ్ డిఫెన్స్ వ్యవస్థను భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేధించే ఈ మిస్సైల్ వ్యవస్థను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీఓ) అభివృద్ధి చేసింది. బుధవారం లడఖ్‌లోని 15 వేల అడుగుల ఎత్తులో ' ఆకాశ్ ప్రైమ్ ' మిసైల్ వ్యవస్థను పరీక్షించారు. ఈ వ్యవస్థ నిర్దేశిత రెండు హై-స్పీడ్ డ్రోన్లను విజయవంతంగా ధ్వంసం చేసింది. ఆకాశ్ ప్రైమ్ తన లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించి, భారత రక్షణ సామర్థ్యాన్ని

2లో..

# నిమిష ప్రియది సున్నితమైన అంశం

## - విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ** యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసుపై విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది అత్యంత సున్నితమైన అంశమని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కేసులో నిమిష ప్రియకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. ఆమె కుటుంబం కోసం ఒక న్యాయవాదిని నియమించినట్లు ఆయన వెల్లడించారు. కేసు పురోగతి వివరాలను తెలుసుకోవడానికి దౌత్యపరంగా

2లో..

# కేటీఆర్ నాయకత్వాన్ని కవిత అంగీకరించటం లేదు

- కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్న సీఎం
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ / హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ మంత్రి నారా లోకేష్ మధ్య జరిగినట్లు చెబుతున్న రహస్య భేటీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులతో సమావేశాల అనంతరం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 'అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారో కేటీఆర్ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కేటీఆర్, లోకేష్ భేటీ గురించి కాంగ్రెస్ పార్టీ గతంలోనూ ఆరోపణలు చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో టీడీపీ మద్దతు కోసం కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ ఎన్డీఏ అభ్యర్థి పోటీ చేసినా అతనికి మద్దతు ఇవ్వకుండా మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు టికెట్ ఇస్తే వారికే మద్దతు ఇవ్వాలని కేటీఆర్ కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మాగంటి గోపీనాథ్, టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నప్పటికీ.. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బీఆర్ఎస్‌లో చేరి రెండుసార్లు విజయం సాధించారు. అయితే ఇటీవల ఆయన మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ ఆరోపణలపై ఇప్పటివరకు బీఆర్ఎస్ గానీ, టీడీపీ గానీ స్పందించలేదు. కేటీఆర్, లోకేష్ మధ్య భేటీ జరిగిందా లేదా అనేది అస్పష్టంగా ఉంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ ఆరోపణలను చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ సహకరిస్తేనే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు

2లో..

# నాపై ఒక్క డ్రగ్స్ కేసు అయినా ఉందా

## - రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం రాజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదై ఉందా? అలాంటి కేసులతో నాకు సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా? అలాంటివి ఏమైనా ఉంటే దమ్ముంటే బయటపెట్టు" అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తనతో నేరుగా ఎదురెదురుగా మాట్లాడే ధైర్యం లేకపోవడంతో వెనకడుగున పేకాటాడుతున్నారని విమర్శించారు. చిట్టి చాట్లతో కాదు రేవంత్ గారు, నువ్వు నిజంగా నేత అయితే నన్ను నేరుగా ప్రశ్నించు అంటూ డేర్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్‌చాట్ పేరుతో తనపై అసత్య ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం రేవంత్ రెడ్డికి ఇది కొత్తేమీ కాదని విమర్శించారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. క్షమాపణలు చెప్పకుంటే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు

## సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని వెల్లడి



**హైదరాబాద్** తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉన్నారని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

2లో..

# బండి సంజయ్‌కి సిట్ పిలుపు

- కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి
- తనకు తెలిసిన సమాచారాన్ని తెలియజేస్తానన్న బండి సంజయ్



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ శరవేగంగా జరుగుతుంది. ఫోన్ ట్యాపింగ్‌పై అనుమానాలు ఉన్నవారు, ఆరోపణలు చేసిన వారి నుంచి సిట్ వాంగ్మూలం సేకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సిట్ అధికారులు విచారిస్తూనే ఉన్నారు. ఈ విచారణలో భాగంగా గతంలో తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు ఆరోపించి ఫిర్యాదు చేసిన నేతలకు సైతం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి వారి వాగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 24న విచారణకు హాజం3ఓకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే విచారణకు హాజరవుతానని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబం, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. పడకగదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నాకు తెలిసిన వాస్తవాలన్నీ సిట్ ముందుంచుతా అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# బీఆర్ఎస్ వాళ్లు నా రూట్‌లోకి రావాల్సిందే

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత
- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక



**తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.**

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

2లో..

# ఎయిరిండియా విమాన ప్రమాదం

## – నిరాధార వార్తలపై స్పందించిన ఏఏఐబీ



**న్యూఢిల్లీ** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన నివేదికపై విభిన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఏఏఐబీ స్పందించింది. ఈ ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని, దీనిపై ఇప్పుడే ఒక నిర్ధారణకు రావడం తొందరపాటు చర్య అవుతుందని అభిప్రాయపడింది. ఎయిరిండియా విమానం పైలట్ ఇంధన స్విచ్‌ను షట్ డౌన్ చేశారంటూ కొన్ని మీడియా కథనాలు ప్రచురించాయి. దీనిపై ఏఏఐబీ స్పందిస్తూ, కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు నిరాధార, ధృవీకరించని నివేదికల ద్వారా విమాన ప్రమాదంపై ఒక

2లో..

# మెదక్ మంచి ప్రాంతం

- కేసీఆర్ ఫ్యామిలీ మొత్తానికి చుక్కలు చూపిస్తా
- నిద్ర పోయే వాన్ని లేపారు నేనేంటో చూపిస్తా
- ఆంధ్రా, తెలంగాణ ఫీలింగ్ తెస్తే ఊరుకోం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న హనుమంతరావు



**మెదక్ జూలై 17 (ప్రజా స్వరం)** మెదక్ ప్రాంతం మంచి వ్యాపార కేంద్రంగా అనువైన ప్రాంతమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. గురువారం నూతనంగా మెదక్ జిల్లా కేంద్రం లో నిర్మించిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రం లో నేడు పెద్ద ఎత్తున చేరికలు కార్యక్రమం ఉందని, దీనికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు హాజరు కానున్నారని అన్నారు. ఈ చేరికలతో మెదక్ లో బీఆర్ఎస్ దుకాణం ఖతం అయినట్లే అని తెలిపారు. మైనంపల్లి నిద్ర లేపితే ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. బావ, బావమరిది కి చుక్కలు చూపిస్తానని, యూట్యూబ్ చానల్ కు డబ్బులు ఇచ్చి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మీడియా పై దాడులు చేస్తే అరుకునేది లేదు ఎవరైనా మరో సారి దాడులకు పాల్పడితే సహించనని అన్నారు. బీ అర్ ఎస్ పార్టీ మళ్లీ ఇప్పుడు ఆంధ్రా తెలంగాణ ఫీలింగ్ తీసుకుని వస్తుందనీ ఇది మంచి చర్య కాదని హితవు పలికారు. మరో సారి ఏదైనా గొడవలు చేసే ప్రయత్నం చేస్తే మీ న్యూస్ చానెల్, పేపర్ పై కూడా దాడి చేస్తామని అన్నారు. ఎవరైనా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకోము అన్నారు.

మెదక్ లో ఇంత పెద్ద షో రూమ్ పెట్టడం మంచి పరిణామం తెలిపారు. మెదక్ లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు చేసేందుకు వస్తే సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మెదక్ మంచి ప్రాంతమని ఇక్కడ వ్యాపార కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు ఎవరు వచ్చిన సహకరిస్తామని అన్నారు. మెదక్ నా కొడుకు మైనంపల్లి రోహిత్ కు రాజకీయ బిక్ష పెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా చందన బ్రదర్స్ యజమానులు రామారావు, సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.

### ఇందిరమ్మ ఇల్లు ఎంపిక
## పారదర్శకంగా చేయాలి



**మెదక్ జూలై 17 (ప్రజా స్వరం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు. గురువారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి నీ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు విషయంలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకపోవడంతో, నిజమైన అర్హులైన పేద కుటుంబాలు ఈ పథకం లబ్ధిని పొందలేకపోతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ మద్దతుతో ఎంపికలు జరుగుతున్నందున ఇది అన్యాయంగా మారిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెదక్ మరియు సిద్దిపేట మున్సిపాలిటీ లో నిజమైన లబ్ధిదారుల జాబితాను మంత్రి కి అందజేసిన రఘునందన్ రావు, వారికి న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 28న మెదక్‌కు మంద కృష్ణ మాదిగ రాక



**మనోహరాబాద్, (ప్రజాస్వరం) :** వికలాంగులకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని ఆసరా పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న మెదక్ జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బొజ్జ సైదులు మాదిగ వెల్లడించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ సభకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎం ఎస్ పి అధ్యక్షుడు ఉషన్న గల మురళి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, మండల అధ్యక్షులు వర్గంటి మురళి మాదిగ, నాచారం అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### మేడ్చల్ ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



శామీర్ పేట జూలై 17(ప్రజా స్వరం)తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్, సింగాయిపల్లిలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఏంఎన్ ఆర్ జ్యోతి, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, హౌసింగ్ ఏఈ కమలాకర్, వార్డుల ఆఫీసర్లు పురుషోత్తం, రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పారనంది బాల్ రాజు, మహమ్మద్ జాఫర్, సుతారగూడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, వజ్జల శేశాంత్, మాజీ కౌన్సిలర్ కోమటిపల్లి సురేష్, తదితరులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇళ్లు రానివారు బాధపడొద్దు, విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు వస్తాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# మెదక్ జిల్లా ఇందిరాగాంధీ ఖిల్లా

- కేసీఆర్ కుటుంబం ప్రభుత్వ ఆస్తులను దోచుకుంది...
- బనకచర్ల నీటి వాటా విషయంలో సంతకం పెట్టింది ఎవరు....
- మెదక్ జిల్లా ను అభివృద్ధి చేసి తీరుతాం....
- కవిత కు బీసీ రిజర్వేషన్ కు సంబంధం ఏంటి....
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్...
- కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ..
- కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రముఖ సంఘ సేవకుడు మోహన్ నాయక్...





**మెదక్ జూలై 16 (ప్రజా స్వరం) :** మెదక్ జిల్లా ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించి, మెదక్ జిల్లా ఇందిరాగాంధీ ఖిల్లా లా ఇప్పుడు మారిందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు మోహన్ నాయక్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇందిరాగాంధీ ఖిల్లా అని అన్నారు. భవిష్యత్లో ఎప్పుడూ ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనీ అన్నారు. ముందుడి పోరాడారని కేసీఆర్ ను సీఎం చేస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. తెలంగాణ లో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అన్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో, యూట్యూబ్ లో దుష్ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఆనాడు బీ అర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బానకచర్ల నీటి విషయంలో సంతకం పెట్టీ అప్పటి మంత్రి హరీష్ అని, ఇప్పుడు మళ్లీ బనకచర్ల విషయం మీకు మాట్లాడే హక్కు లేదని అన్నారు. అబద్ధాలు చెబుతూ బీ అర్ ఎస్ పార్టీ ఇప్పటి వరకు రాజకీయాలు చేస్తుందన్నారు. బానకచర్ల పై మాట్లాడదాం అంటే సీఎం రేవంత్ సిద్ధమని చెబితే కేసీఆర్, హరీష్ రావు మాట కూడా మాట్లాడకుండా తప్పించుకున్నారని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉండదని అన్నారు. మా మంత్రుల కృషి తో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లో ముందుకు సాగుతుందని అన్నారు. మెదక్ జిల్లా ను, మెదక్ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేసి తీరుతాం అన్నారు. మీ కళ ను ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత మాది అన్నారు. బీసీ ల రిజర్వేషన్ల కవిత కు ఏం సంబంధం, గతంలో మీరు అధికారంలో ఉన్న బీసీ ల 42% రిజర్వేషన్ల ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర లో దేశంలోని ప్రజల సాంఘిక, బౌగోలిక పరిస్థితులను అర్ధం చేస్తున్నారు. బీజేపీ మతం పేరుతో ఓట్లు ఆడుకుంటున్నారని, మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ లను అంటగడుతుందని అన్నారు. బీజేపీ కి శ్రీరామచంద్ర స్వామికి సంబంధం లేదు కానీ వాళ్లు దేవుడి పేరు చెప్పుకుని ఓట్లు దండుకుంటున్నరాని అన్నారు. చదువుకున్న మేధవులు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తోందని అన్నారు. ఏడుపాయల అమ్మవారికి, మెదక్ చర్చ్ కు నిధులు కేటాయించినా ఘనత కాంగ్రెస్ దే అన్నారు.

### లక్షల కోట్లు దోచుకున్నారు : మంత్రి వివేక్ వెంకట స్వామి

మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ మెదక్ ప్రజల ప్రేమ తో ఏంతో సంతోషంగా ఉందనీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ క్లిన్ స్విప్ చేస్తుందని, సన్నబియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామని అన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రుణమాఫీ చేస్తామని మోసం చేసింద్రు అన్నారు. రేవంత్ నేత్రత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. తెలంగాణ ను లూటి చేసింది కెసిఆర్, హైదరాబాద్ లో భూములు, కాంట్రాక్టుల్లో కమిషన్లు తీసుకోని లక్షల కోట్లు దోచుకున్నారాని అన్నారు.

### మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు

ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు మాట్లాడుతూ గత పదేండ్లు ప్రజలను కేసీఆర్ కుటుంబం ఆగం పట్టించింద్రు అన్నారు. గత సీఎం కేసీఆర్ ఏడుపాయల వచ్చి అమ్మవారిని దర్శించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. పేదలకు సన్నబియ్యం ఇచ్చింది ప్రజా పాలన సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గతంలో ఎవరు కూడా పేదలకు ఇల్లు ఇవ్వలేదని, తాము ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామని చెప్పి ప్రస్తుతం ఇస్తున్నామని ప్రతి గ్రామంలో ప్రారంభించడం జరిగిందని



అన్నారు. గత పదేండ్ల లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వాలె కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డు లను ఇవ్వడం జరిగిందని అన్నారు. గతంలోనే మెడికల్ కాలేజీ తెస్తున్నారని చెప్పి కొబ్బరికాయలు కొట్టి వదిలేస్తే మెదక్ కు మెడికల్ కాలేజీ ని తాము తీసుకుని వచ్చి ప్రారంభించి ప్రస్తుతం విద్యాభ్యాసం కూడా జరుగుతుందని అన్నారు. మేము ఏది కూడా మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పూజల హరికృష్ణ, నర్సాపూర్ ఇంచార్జీ రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరశురాం గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెదక్‌కు
# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

- భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి.
- జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్



**మెదక్ జూలై 17 (ప్రజా స్వరం)** నేడు నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మొదటి సారిగా మెదక్ కు రానున్నట్లు మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న మెదక్ జిల్లాలో బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మొదట నర్సాపూర్ నుంచి కౌడిపల్లి, కొల్చారం మీదుగా ఏడుపాయల అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మంబోజి పల్లి చౌరస్తా నుండి సాయి బాలాజీ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన్నట్లు తెలిపారు. అనంతరం మెదక్ పట్టణంలోని శ్రీ సాయిబాలజీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, కాశీనాథ్, మండల అధ్యక్షురాలు బెండ వీణ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ శామీర్ పేట
## మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**శామీర్ పేట జూలై 17(ప్రజా స్వరం)** టీఎస్ యుటిఎఫ్ శామీర్ పేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం శామీర్ పేట మండలంలోని వివిధ పాఠశాలలు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల అధ్యక్షులు తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం టీఎస్ యుటిఎఫ్ అని పేర్కొనడం జరిగింది, అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల అతి త్వరలో దశలవారీగా పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్
హైదరాబాద్ శుక్రవారం 18, జులై 2025

# మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

## ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి




శామీర్ పేట జూలై 17, (ప్రజా స్వరం) :రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్‌లోని శుభం పంక్షన్ హాల్‌లో సెర్ప్, మెప్మా ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొన్నారు. బ్యాంక్ లింకేజీ కింద 619స్వయం సహాయక సంఘాలకు రూ. 38 కోట్ల 86 లక్షలు, 5 మండలాలకు 3698 స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు వడ్డీ రాయితీ కింద కోటి 79 లక్షలు, 5 మంది మహిళలకు లోన్ భీమా కింద 3 లక్షల19 వేల విలువగల చెక్కుల మేడ్చల్ శాసభ్యులు సిహెచ్. మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరిలతో కలిసి చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆర్టీసీలో ఆడబిడ్డకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం కల్పించామని, 200 యూనిట్ కరెంట్ ఉచితంగా ఇస్తున్నాం. అలాగే జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ లు నడిపించే బాధ్యత అప్పగించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో వాటిని నిర్వహించే బాధ్యత ఇచ్చాం. గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రూ. 5 లక్షల వరకు అందిస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటకు దృఢ సంక్పంతో రాష్ట్ర ప్రభుత్వము అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా కృషి చేశామని ఆయన తెలిపారు. గతంలో మహిళలను లక్షాదికారులను చేయాలని లక్షం కాగా ప్రస్తుత ప్రభుత్వము కోటీశ్వరులను చేయాలని కృత నిశ్చయంతో పని చేస్తుందని తెలిపారు. ఇందుకు అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేందుకు ప్రస్తుతం ఉన్న సభ్యులు, సంఘాంలో చేరితే వచ్చే లాభాలగురించి క్షుణ్ణంగా వివరించి నూతన సభ్యులకు సభ్వత్యం కల్పించాలని సూచించారు. మహిళలు నిర్ధిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని అందుకు తగిని విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని, లక్ష్యాలను సాధించేందుకు మరింత కష్టపడాలని ఆయన తెలిపారు. చిన్న వ్యాపారమే కదా అని అనుకోకుండా, నిరంతరం కృషి చేస్తే మున్ముందు ప్రగతి సాధించడం పెద్ద కష్టం కాబోదని, తద్వారా ఆర్థికంగా ఎదుగుటకు దోహదపడుతుంది ఆయన సూచించారు. ఈ సందర్భంగా చామకూర మాల్లారెడ్డి మాట్లాడుతూ... దైర్యే సహాసే లక్ష్మి, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 36 వేల స్వయం సహాయక సంఘాలలో సభ్యులు ఉన్నారని, అర్హులైన మహిళలందరిని స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పింటకు కృషి చేయాలన్నారు. మహిళల స్వాలబన కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు రుణాలు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తుందని సూచించారు. ప్రపంచ దేశాలలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి మట్లాడుతూ... మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకొనుటకు ప్రభుత్వ అవకాశాలు కల్పిస్తుందని, తద్వారా వచ్చే లాభాలను వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాని చెప్పారు. ఇంట్లో బాధ్యతలు నిర్వహణలో మహిళలే రోల్ మోడల్‌గా ఎదుగుతున్నారని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందిన సభ్యులకు వ్యాపారం చేసేందుకు కావల్సిన శిక్షణలు ఇస్తామని తెలిపారు. వారు ఎ రంగంలో కావాలంటే ఆ రంగంలోనే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ మహిళ ఆర్థిక అవృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమీటీలు బాధ్యత కూడా మహిళలకు అప్పగించామని అన్నారు. పాఠశాలలో యూనిఫామ్స్ కుట్టుటకు వారికే అప్పగిస్తే నిర్ధేశించిన సమయంలోపు బట్టలను కుట్టి అప్పగించడం అభినందనియమని ఆయన అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఐకేపి సంఘాల కు వడ్ల కొనుగోలులో ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందితే వారి కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం మొత్తం బాగుంటదని ఆయన వివరించారు. అత్యదికంగా మహిళలు పనిచేస్తున్న దేశాలు అభివృద్ధిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళా సంఘాల ద్వారా లబ్దిపొందిన మహిళా సభ్యులు తమ తమ అనుభవాలను తెలియజేసారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధులు ఇందిరా మహిళా శక్తిపై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రందాలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఇంచార్జీ డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజయలక్ష్మి, తహాశీల్దార్, యంపిడిఓ, అలియాబాద్ మున్సిపల్ కమీషనర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం మొక్కలు నాటిన మంత్రులు తుమ్మల ,పొన్నం

**సిద్దిపేట / కోహెడ (ప్రజాస్వరం ) :** ఆయిల్ ఫాం సాగు పై రైతులు దృష్టి పెట్టాలని అధిక లాభాలు సాధించే పంట అని ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభం కాగానే మీ పంట నుండి ఫ్యాక్టరీ వరకు రవాణా ఖర్చు వారే భరిస్తారని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు. పొన్నం ప్రభాకర్ లు అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ భూమిలో రామారావు ఇప్పటికే 30 ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని ఇప్పుడు మరో 50 ఎకరాల్లో మెగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఫాం సాగు పంట ను నర్మేట లో ఉత్పత్తి ప్రారంభం అయిన తరువాత ఇక్కడే తీసుకుంటారని తెలిపారు. ఈ పంట సాగుతో కోతుల బెడద ఉండదు అకాల వర్షాల ఇబ్బందులు ఉండవని రైతుకు 10 ఎకరాలు ఉంటే 5 ఎకరాలు ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు. మన దేశంలో ఆయిల్ ఫాం సాగు తక్కువగా ఉండడం వల్ల లక్షల కోట్ల విలువైనవి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. రైతుల ఆకాంక్షల కు అనుగుణంగా మంచి ధరతో ఆయిల్ ఫాం కొనుగోలు చేస్తారన్నారు. హార్టికల్చర్ అధికారుల సహకారంతో ఆయిల్ ఫాం సాగు మంచి దిగుబడి వెచ్చెల చూసుకోవాలనో కోరారు. ఇటీవల గుజరాత్ లో అమూల్ పాల ఫ్యాక్టరీ ఉత్పత్తి అయ్యే కేంద్రాన్ని చూసానని వారు కురియన్ క్షీర విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ ఫాం పై మంచి అనుభవం ఉందని 30 సంవత్సరాలుగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారన్నారు. మా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫాం సాగు చేయాలని 5 ఎకరాల పైన ఉన్న రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశా వారికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. హుస్నాబాద్ లో ఒక్క గుంట భూమి కూడా వృధా గా ఉండవద్దని గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంత రైతులకు నీరు ఇచ్చే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫాం కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి , హార్టికల్చర్ డైరెక్టర్



యాస్మిన్ బాషా, జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెదక్‌లో సందడి చేసిన సినీ నటి వైష్ణవి చైతన్య

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**
**- చూసేందుకు భారీగా జనం**





**మెదక్ జూలై 17 (ప్రజా స్వరం)** నూతనంగా మెదక్ పట్టణంలో నిర్మించిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ లో హీరోయిన్ వైష్ణవి చైతన్య సందడి చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ ను జబర్దస్త్ ఫేమ్ వర్ష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య వస్తున్న సమాచారంలో ప్రజలు భారీగా షాపింగ్ మాల్ వద్ద చూసేందుకు ఎగబడ్డారు. షాప్ ప్రారంభిన తర్వాత షాప్ లో తిరిగి పరిశీలించారు. మెదక్ పట్టణంలో ఇంత మంచి షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మెదక్ లో నూతనంగా ప్రారంభించిన షాపింగ్ మాల్ లాభాల బాటలో సాగుతూ మరింత ఎదగాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జబర్దస్త్ నటులు ఫేమ్ వర్ష, ఫైమా, నూకరాజు, రైజింగ్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నల్ల పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ (ప్రజా స్వరం) :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిందిబస్తి శ్రీ నల్ల పోచమ్మ తల్లిని ఆషాడమాస బోనాల సందర్భంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రతేక్య పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు మామిళ్ళ నర్సింగ్ రావు,సాకరబోయిన వెంకటేష్,నడికొప్పు దర్శన్,బాలమల్లేష్ లు ఎంపీని సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్,ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,ప్రేమ్,మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురలీధర్ గుప్త,తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,జగన్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ నాయకులు లవంగ శ్రీకాంత్,సర్వేశ్వర రెడ్డి,మహేష్ గౌలికర్,బొజ్జ వంశీ రెడ్డి,పురుషోత్తం,పికెట్ మల్లికార్జున్,పురుషోత్తం,ఎల్లంపేట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



మేడ్చల్, జూలై 17( ప్రజాస్వరం) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ద్విచక్ర వాహనం మీద వెళుతున్న రాములు (55) అనే వ్యక్తిటీజి 11టి 1851 అనే నెంబర్ గల ట్యాంకర్ కింద పడడంతో తలపై నుండి టాంకర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ లో నుండి ఓ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో మృతుడు ట్యాంకర్ కింద పడ్డాడని ట్యాంకర్ డ్రైవర్ సురేందర్ తెలిపారు. కండ్లకోయ నుండి చేగుంట వైపు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మేడ్చల్ పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాల విషయంలో
# అప్రమత్తంగా ఉండాలి



**మేడ్చల్, జూలై 17( ప్రజాస్వరం )** సైబర్ నేరాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అంతర్జాతీయ సైబర్ నేరాల అవగాహన శిక్షకులు అఖిలేష్ రావు అన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం లో సైబర్ భద్రత, నేరాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ సైబర్ నేరాలపై అవగాహన కల్పించే శిక్షకుడు అఖిలేష్ రావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ భద్రత తో పాటు , సైబర్ ప్రపంచంలో ఉద్భవిస్తున్న ధోరణులు, సవాళ్లు, నివారణ వ్యూహాలపై విద్యార్థుల కు సూచించారు. ప్రపంచ సైబర్ బెదిరింపులు సాంకేతికతలో నైతిక పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. నేటి డిజిటల్ ఆధారిత సమాజంలో సైబర్ అవగాహన ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ టెక్ రంగంలో భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం కావాలన్నారు. పరిశ్రమ,విద్యా సంబంధాల ప్రాముఖ్యత పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి, డైరెక్టర్లు టి. సరోజా రెడ్డి,టి. అనురాగ్ రెడ్డి , పి.ఆర్.ఓ సుధాకర్, హెచ్ ఓ డి అర్చన తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూంఇళ్లపై జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం సమీక్షా సమావేశం




శామీర్ పేట జూలై 17(ప్రజా స్వరం)మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పూర్తి చేయాల్సిన డబుల్ బెడ్ రూంఇళ్లపై జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 30068 2డబుల్ బెడ్ రూం ఇల్లు ఉండగా అందులో29094 ఇల్లు కేటాయించడం జరిగిందని మిగిలిన 974 ఇళ్ల కేటాయింపు. ఈ వారంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న 6880 ఇళ్ల నిర్మాణాలను వచ్చే మూడు నెలలలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డబుల్ బెడ్ రూం జిహెచ్ఎంసిఈఈలుజిల్లాపంచాయతీ,ఆర్అండ్బిఅధికారులుహౌసింగ్అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999